క్లుప్తంగా

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు


వేములపాడులో ఇంటింటి ప్రచారంలో పార్టీ నేతలు

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకాల లబ్ధిపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణకు, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఎంపీటీసీ నారాయణస్వామి, గృహసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ సంఘ మండల అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, సేవదళ్ సభ్యుడు గుంటక రమణారెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన


మహానివేదనలో పాల్గొన్న చైర్మన్, అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ అర్చకులు మంగాల సత్యనారాయణ, శివప్రసాదుశర్మలు వేదమంత్రాలతో నిర్వహించారు. నారాయణస్వామి మూల విగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించారు. భజంత్రీల మేళతాళాలనడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి బృందావనం వాసులు


వైఎస్సార్ సీపీలో చేరిన బృందావనం కాలనీ వాసులు

కందుకూరు: ఇటీవల తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్న పట్టణంలోని బృందానం కాలనీకి చెందిన పలువురు తిరిగి ఆదివారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుర్రా మధుసూదన్‌యాదవ్ సమక్షంలో పార్టీలో చేశారు. వీరికి కండువాలు కప్పి బుర్రా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో కట్టా వెంకటనారాయణ, కట్టా శ్రీధర్, గేరా చంద్రశేఖర్, పల్లె బానుచందర్, రాంబాబు, బలిమి అజయ్‌కుమార్, పాలూరి రామకృష్ణలు ఉన్నారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని, పార్టీలో సముచితం స్థానం కల్పిస్తామంటూ వీరికి బుర్రా హామీ ఇచ్చారు.

సంజీవ్‌రెడ్డిని కలిసిన బుర్రా

వలేటివారిపాలెం: మండలంలోని అమ్మపాలెం గ్రామం మాజీ సర్పంచ్ సంజీవ్‌రెడ్డిని ఆదివారం సాయంత్రం కందుకూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసుదన్ యాదవ్ కలిసారు. బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు శాలువా కప్పి సంజీవ్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా పార్టీ కోసం పనిచేయాలని సంజీవ్‌రెడ్డికి సూచించారు. సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తప్పనిసరిగా గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

మంత్రి సురేష్‌కే గిరిజన సంఘాల మద్దతు


సింగరాయకొండ: మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

సింగరాయకొండ(మర్రిపూడి): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు గిరిజన సంఘాల మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల రామచంద్రయ్య అన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి సురేష్‌ను కుడుముల కలుసుకుని ఆయనకు తమ మద్దతు ప్రకటించారు. కుడుముల మాట్లాడుతూ విద్యావంతుడైన సురేష్ ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజనుల ఆధ్వర్యంలో త్వరలో మంత్రి సురేష్‌కు మద్దతుగా నియోజకవర్గ స్థాయి గిరిజనుల ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబును ఆహ్వానిస్తామని ప్రకటించారు. మంత్రి సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

కొండపి అభివృద్ధే లక్ష్యం


మూలగుంటపాడులో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సురేష్ కుమార్తె క్రిస్టి

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయగల సమర్థుడు, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఒక్కసారి గెలిపించాలని ఆయన కుమార్తె క్రిస్టి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ విద్యానగర్, కనుమళ్ల రోడ్డు, మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఆదివారం ఆమె ప్రచారం నిర్వహించారు. కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల కాలంలో పలు సమస్యలను పరిష్కరించి చూపించారని వివరించారు. సింగరాయకొండను మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారని చెప్పారు. 1.15 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసి తాను ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని రుజువు చేసుకున్నారని కొనియాడారు. మంత్రి సురేష్‌తో పాటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ పసుపులేటి లక్ష్మి లావణ్య రవి, ఎంపీటీసీ అంబటి ప్రసాద్, వార్డు మెంబర్ కొడవల మణి, షేక్ సుభాని, గ్రామ కమిటీ అధ్యక్షుడు మిరియం సుధాకర్, మిరియం వెంకటేశ్వర్లు, చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, దాసు శ్రీను, మోటుపల్లి యానాది, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, పోలుబోయిన వెంకటేశ్వర్లు, వల్లూరి బాలయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, బుర్లా జానకిరెడ్డి, గోళ్లమూడి శింగారెడ్డి, బెల్లం రామిరెడ్డి, కలికి జయరామిరెడ్డి, కె. శ్రీనివాసులరెడ్డి, శింగం శ్రీధర్‌రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, ఎం. పుల్లారెడ్డి, మాలె ప్రకాష్‌రెడ్డి, రాయిపేర్రాజులు, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న వల్లూరమ్మ తల్లి

టంగుటూరు: జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి, భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. గోత్రనామార్చనలు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఈఓ బి. రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

వడదెబ్బకు వృద్ధుడు మృతి

హనుమంతునిపాడు: కాస్తున్న తీవ్ర ఎండ వడగాల్పులకు వేములపాడు గ్రామంలో వృద్ధుడు మల్లెల డెవిడ్(65) ఆదివారం వేములపాడు ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు కాస్తున్న ఎండలకు రోజుల పనికి వెళ్లి తున్నాడు. రెండు రోజుల క్రితం పనికి వెళ్లి వచ్చి సొమ్మసిల్లి పడి పోయాడు. వెంటనే స్థానికంగా ఉన్న ఆర్ ఎంపీ వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటున్నాడు. ఆదివారం తీవ్ర అస్వస్తకు గురైచనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.మ తినికి భార్య చిన్నమ్మి,ముగ్గురు పిల్లలున్నారు.

రెగ్యులర్ ఎస్సైని నియమించాలి


టంగుటూరు పోలీస్ స్టేషన్

టంగుటూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎస్సై లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 2న ఎస్సై నాగేశ్వరరావు ఏసీబీ కేసులో సస్పెండ్ అయిన సంఘన విదితమే. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావుని ఇన్‌చార్జిగా నియమించారు. ఎస్సై వెంకటేశ్వరరావు టంగుటూరు మండల ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. కనీసం ఫోనుకు కూడా స్పందించటం లేదని ప్రజలు అనుకుంటున్నారు. అయితే ఎస్పీ ఇద్దరు ఎస్సైలతో కూడిన జాబితా ఈసీ అధికారులకు పంపి రెండు వారాలు అయినా, ఈసీ టంగుటూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్సైని నియమించలేదు. టంగుటూరు మండలంలో రాజకీయం శాసించే ప్రాంతం, జాతీయ రహదారి సమీపంగా ఉంది. నిత్యం దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. పోలీసు నిఘా ఎంతైనా అవసరం, ఎన్నికల సమయంలో టంగుటూరు, కొణిజేడు, పొందూరు, మర్లపాడు, కాకుటూరివారిపాలెం, వాసేపల్లిపాడు, కారుమంచి గ్రామాల్లో వంటి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకున్నాయి. బైండోవర్ కేసులు, పలు గ్రామాల్లో పోలీసు హెచ్చరికలు వంటి కరువయ్యాయి. రెగ్యులర్ ఎస్సైని నిమమించకపోవటం వలన మండలంలో పేకాట, అక్రమ మద్యం, జూదాలు, మందు బాబులు ఎక్కడబడితే అక్కడ మద్యం సేవించటం తదితర మితిమీరిన శాంత భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల అధికారులు ఇప్పటికైనా టంగుటూరు పోలీస్ స్టేషన్‌కు రెగ్యులర్ ఎస్సైని నియమించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన 14 మందిపై కేసు నమోదు

పామూరు: మద్యం దుకాణంలో తనిఖీలు చేస్తున్న తహసీల్దార్‌ను అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించిన 14 మందిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం సైదుబాబు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పామూరులోని ఓ మద్యం దుకాణంలో శనివారం రాత్రి తహసీల్దార్ షేక్.షాకిర్‌పాషా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంలో మద్యం దుకాణం సిబ్బందితో పాటు పామూరులోని ఇతర మద్యం దుకాణాల సిబ్బంది మద్యం దుకాణాలను తనిఖీ చేసే అధికారం తహసీల్దార్‌కు లేదంటూ తనిఖీని అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారు. దీనిపై తహసీల్దార్ షాకిర్‌పాషా ఫిర్యాదు మేరకు మద్యం దుకాణాల సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోలేరమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు


పొంగళ్ళు పెట్టి మెక్కులు తీర్చుకుంటున్న భక్తులు


భక్తులతో కిటకిటలాడిన పోలేరమ్మ దేవాలయం

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మను దర్శింకొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ అర్చకులు శ్రీధర శ్రీనివాస శర్మ అభిషేకాల అనంతరం పోలేరమ్మ ను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు జంతు బలులిచ్చి, ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పెట్టిన అనంతరం మెక్కులు తీర్చుకున్నారు. ఈఓ రావెళ్ళ శివ శంకరు, ధర్మ కర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ

గుడ్లూరు: మండలంలోని రాళ్లపాడులో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంట్ దాత దగ్గుపాటి సుబ్బారావు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీటిని అందించడానికి రూ.5 లక్షలతో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన దాత సుబ్బారావు ఉచిత ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎల్లయ్య పాల్గొన్నారు.

జగనన్నది జనరంజక పాలన


బొట్లగూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల, నాయకులు

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

పామూరు: ఐదేళ్లలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందించారని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, అయ్యవారిపల్లె, అయ్యన్నకోట పంచాయతీల్లోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కోటపాటి డాక్టర్ కార్తీక్, ఎంపీటీసీ సవరం రత్తమ్మ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.గయాజ్, ఇర్రి కృష్ణారెడ్డి, కోటపాటి రవికుమార్‌రెడ్డి, కె.రవికిరణ్‌శర్మ, తాళ్ల నాగేశ్వరరెడ్డి, రామక్రిష్ణ, తలుపుల మాల్యాద్రి,బాసు మాలకొండారెడ్డి, సైకం పుల్లారెడ్డి, తుమ్మా రవి, కందుల సుబ్బారెడ్డి, చింతల గురుస్వామిరెడ్డి, తుమ్మా వరమ్మ, పిచ్చిరెడ్డి, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రలోభ రాజకీయాలు మానుకోవాలి


మోటుపల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

● వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ

వెలిగండ్ల: టీడీపీ ప్రలోభ రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డిని ఆదివారం పార్టీ కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డిని టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురి చేసి టీడీపీ కండువా కప్పారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు అంతా సమన్వయంతో టీడీపీ ప్రలోభరాజకీయాల గురించి సర్పంచ్‌కి వివరించారు. వైఎస్సార్ సీపీ క్రమశిక్షణ పార్టీ అని, ఒక్క కార్యకర్తను కూడా బయటకు తీసుకుపోలేరన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం


ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, ఇతర నేతలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. మండలంలోని బల్లిపంచాయతీ తమటంవారిపల్లి, బల్లిపల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని కొనియడారు. ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువ చేశారని కొనియాడారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి మాట్లాడుతూ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరిశపోగు దేవసాయం, గంగసాని రామసుబ్బారెడ్డి, కోటం శెట్టి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ బాల మాలకొండారెడ్డి, నాయకులు వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, శ్రీహరిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పోలక సిద్దారెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గురుస్వామి, రవి, కాకర్ల పెద మాలకొండయ్య, మీసాల వెంకటేశ్వర్లు, పాలకొల్లు నాగిరెడ్డి, తమటం పోలయ్య, దేవయ్య, డేవిడ్, తిరిపాలు, అంకిరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలో చింతల


కొండపి బీసీ కాలనీ చర్చిలో చింతల

కొండపి (మర్రిపూడి): మతోన్మాదంతో దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీ, ఆ పార్టీకి మద్దతు పలుకుతున్న టీడీపీ, జనసేనను ఎన్నికల్లో ఓడించాలని చింతల ఎక్స్‌ర్పోస్ అధినేత చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కొండపి బీసీ కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మాట్లాడారు. క్రైస్తవ సోదరులు, సోదరీమణులు ఐక్యతతో ఉండి కొండపి వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని కోరారు. చర్చ్ పాస్టర్ సాల్మాన్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కోయవారిపాలెం, గోగినేనివారిపాలెంలో పార్థనలు నిర్వహించారు. గోగినేనివారిపాలెంలో చీరలు పంపిణీ చేశారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు


వెంకటాపురంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

పామూరు: మండలంలోని వెంకటాపురంలో ఆదివారం రాత్రి సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన 19 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన కాకు ఆదినారాయణ, మెట్టిం నాగార్జున, మెట్టిం నాగభూషణం, నాగేశ్వరరావు, వెంగబాబు, అరవ బ్రహ్మయ్య, కాకు బసవయ్య, నరేష్, రేగులగడ్డ శివయ్య, చిరంజీవి, నక్కల మాలకొండయ్య, కాకు మాల్యాద్రి, షేక్.మస్తాన్, మీరావళి, ఉరియా మాలకొండయ్యలకు జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కందుల శ్రీనివాసరెడ్డి, కోటపాటి రవికుమార్‌రెడ్డి, మాలెం అంజిరెడ్డి, కోటపాటి సంజీవరెడ్డి, తాతిరెడ్డి రమణారెడ్డి, జే.గోవిందయ్య, బుక్కాపురం సర్పంచ్ యం.రాధాకృష్ణయాదవ్, మాజీ సర్పంచ్ మితికాల గురుస్వామి, కాకు సురేష్, సైకం కృష్ణారెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.